# Workshop on Android Applications by AP Skill Development at Dravidian University

తేది:06.11.2019

ద్రావిడ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగంలో మూడు రోజుల వర్క్‌షాప్ బుధవారం ముగిసింది. ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ సహకారంతో ఆండ్రాయిడ్ అప్లికేషన్‌పై మూడు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. మూడవరోజు బుధవారం వర్క్‌షాప్ ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. పీజీ ఆఖరు సంవత్సరం చదువుతున్న ఎమ్మెస్సీ, ఎంసీఏ విద్యార్థులు ఈ వర్క్‌షాప్ నిర్వహించడం పట్ల భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులందరికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఇలాంటి వర్క్‌షాప్‌లు మరిన్నినిర్వహించి వారికి ఉద్యోగ అవకాశాలు త్వరాగ వచ్చేందుకు సహాయపడతాయని పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులను వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు, రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గారు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.వి.కిరణ్‌కుమార్ గారు అభినందించారు.

